GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణ దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ THE మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
శుక్రవారం 22 -8-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్



- స్థానిక ఎన్నికల కోసం సన్నద్ధమవుతున్న బీజేపీ
- మండల కార్యవర్గంతో మంథనిలో కదలికలు
- మండల కార్యవర్గ ఎన్నికతో కార్యకర్తల్లో నూతనోత్సాహం

# పుంజుకుంటున్న కమలనాథులు..!!

**క్రైమ్ మిర్రర్, మహదేవ్ పూర్ ప్రతినిధి**

స్థానిక ఎన్నికల కోసం తెలంగాణ బీజేపీ కసరత్తు మొదలు పెట్టింది. అది కూడా అలా ఇలా కాదు. ఈసారి ఎట్టి పరిస్థితుల్లో సత్తా చూపాలి, ఉనికి చాటుకోవాల్సిందేనన్నట్టుగా ఉంది బీజేపీ వ్యవహారం. అందులో భాగంగానే నియోజకవర్గ స్థాయి నుంచి మండల స్థాయి కార్యవర్గ చరణ కార్యచరణ మొదలుపెట్టింది. మండల ఇన్చార్జ్‌లు, కన్వీనర్స్ నియామకాలు కూడా జోరుగా జరుగుతున్నాయి. అయిత ఇన్చార్జ్‌లు, కన్వీనర్స్

మిగతా 2లో



# బడి అంటే గుడి లాంటిది

- బడి అంటే గుడి లాంటిది, గ్రామంలో ఒక్కొక్క కులానికి ఒక గుడి ఉంటుంది కానీ ఊరందరి గుడి బడి మాత్రమే
- భగవంతుడి ఆశీర్వాదంతో ఆర్థికంగా బలంగా ఉండి సమాజానికి సేవ చేసే శక్తి ఉండి కూడా సమాజ సేవ చేయలేకపోవడం నా దృష్టిలో నేరం
- ప్రతి ఒక్కరు కుటుంబం కోసం కాకుండా సమాజం కోసం కూడా ఆలోచన చేయాలి
- పేదవాడికి సహాయం చేయాలనే సామాజిక బాధ్యత ఉన్నప్పుడే సమాజంలో పేదరికం ఉండదు
- ప్రతి మండల కేంద్రంలో మొదటి విడతగా ఏడు ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్థాయిలో అభివృద్ధి చేస్తా
- మునుగోడు నియోజకవర్గ అభివృద్ధి విషయంలో రాజగోపాల్ రెడ్డి రాజీ పడే ప్రసక్తే లేదు
- గట్టుప్పల్ లో సరస్వతి శిశు మందిర్ భవన ప్రారంభోత్సవంలో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి



2లో



# ఒకే కుటుంబంలో అనుమానాస్పద మృతి

మియాపూర్, ఆగస్టు 21: ఒకే కుటుంబంలో ఐదుగురు అనుమానాస్పద స్థితి లో మృతి చెందారు. ఈ ఘటన సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో చోటుచేసుకున్నది. మృతులంతా ఒకే కుటుంబానికి చెందినవారు. మియాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని మక్తామహబూబ్‌పేట్‌లో ఉప్ప రి లక్ష్మయ్య(60), ఆయన భార్య వెంకటమ్మ(55), కుమారుడు భగవత్ నివసిస్తున్నారు. లక్ష్మయ్య కూలీగా, వెంకటమ్మ పాఠశాల బస్సు అటెండర్‌గా, కుమారుడు ఆటో డ్రైవర్‌గా పనిచేస్తున్నారు. %ముగ్గురు కుమార్తెలకు లక్ష్మయ్య వివాహం చేశాడు. రెండో కూతురు కవిత, అల్లుడు అనిల్, వీరి కుమారుడు యువాన్ష్ లంగర్ హౌజ్ లో నివాసం ఉంటున్నారు. కూలీ పనులు చేసుకునే అల్లుడు అనిల్ కొంతకాలంగా ఉపాధి లభించక నాలుగైదు రోజుల క్రితం మక్తా మహబూబ్‌పేటలోని మామ ఇంటి కి సమీపంలో అద్దెకు ఉంటున్నాడు. బుధవారం అనిల్ భార్య కవిత, కుమారుడు యువాన్ష్‌తో కలిసి అనిల్ తన మామ లక్ష్మ య్య ఇంటికి వచ్చాడు. రాత్రి భోజనం పూర్తి చేసుకుని నిద్రకు ఉపక్రమించారు. ఉదయం ఎంత పిలిచినా తలుపు తీయకపోవటంతో సమీప బంధువులు బలవంతంగా తలుపులు తెరిచి ఇంట్లోకి వెళ్లి చూసే సరికి లక్ష్మయ్య, వెంకటమ్మ, అనిల్, కవిత, యువాన్ష్ విగత జీవులుగా పడి ఉన్నారు. భోజనంలో విష పదార్థం కలుపుకొని ఆత్మహత్యకు పాల్పడి ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు.



# పుంజుకుంటున్న కమలనాధులు ..!!

(మొదటి పేజీ తరువాయి)

లోకల్‌బాడీస్ ఎలక్షన్స్‌లో పోటీ చేయరు. కేవలం ఎన్నికల సమన్వయం కోసం పని చేస్తారు. టాప్ టు బాటమ్ ఇలా జరుగుతున్న కసరత్తు చూస్తుంటే ఈసారి స్థానిక సంస్థల ఎన్నికల విషయంలో కాషాయ పార్టీ ఎంత సీరియస్‌గా ఉందో అర్థమవుతోందని అంటున్నారు పరిశీలకులు. ఇదే క్రమంలో కాటారం మండల కేంద్రంలో నిర్వహించిన ఐదు మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా బీజేపీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవ రెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి, చల్ల నారాయణ రెడ్డి హాజరై మహాదేవపూర్ మండల్ బీజేపీ నూతన కార్యవర్గని ప్రకటించారు. ఈ నూతన కార్యవర్గంలో మండల అధ్యక్షులుగా రాంశెట్టి మనోజ్ కుమార్, ఉపాధ్యక్షులుగా అంకరి రాజేందర్, సూరం మహేష్, శనిగరం కిష్టయ్య, ఆకుల మధుకర్, మండల ప్రధాన కార్యదర్శులు గుజ్జుల శంకర్, బొల్లం కిషన్, లింగంపల్లి వంశీ, బల్ల శ్రావణ్ కుమార్, కార్యదర్శులు బంధుగుల సంతోష్, గోరె శ్రీకాంత్, ఏమ్ఆర్ యాదవ్, శ్యామల ప్రశాంత్, కోశాధికారిగా ఉదారి పూర్ణచందర్, కిసాన్ మోర్చ మండల అధ్యక్షులు ఒడేటి బాలిరెడ్డి, ఓబీసీ మోర్చ మండల అధ్యక్షులు సాగర్ల రవీందర్,ఎస్సి మోర్చ మండల అధ్యక్షులు బూడే శేఖర్, ఎస్టీ మోర్చ మండల అధ్యక్షులు దుగ్యాల రాము లను నియమించడం జరిగింది, అనంతరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవ రెడ్డీ మాట్లాడుతూ నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలుపి, ప్రతీ ఒక్కరు కూడా బీజేపీ బలోపేతానికి కృషి చెయ్యాలని, అలాగే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టే పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, అలాగే రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బీజేపీ కోసం ప్రతీ ఒక్కరు కష్టపడాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమం లో మహాదేవపూర్, మహాముత్తారం, మలహార్ మండలాల అధ్యక్షులు,రాంశెట్టి మనోజ్ కుమార్, పూర్ణ చందర్, శ్రీకాంత్, దుర్గం తిరుపతి, బండం మల్లారెడ్డి, మండల నాయకులు కన్నెబోయిన ఐలయ్య, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బడి అంటే గుడి లాంటిది







**గట్టుప్పల్, ఆగష్టు21(క్రైమ్ మిర్రర్)** మునుగోడు నియోజకవర్గం గట్టుప్పల్ మండల కేంద్రంలో సరస్వతీ శిశు మందిర్ నూతన భవన ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి .. సరస్వతి శిశు మందిర్ భవనాన్ని కార్పొరేట్ స్థాయిలో కట్టించిన ఇడెం శ్రీనివాస్ ని ప్రత్యేకంగా అభినందించారు... ప్రతి ఒక్కరు సమాజ సేవ చేయాలనే తపన ఉండాలని కుటుంబం కోసమే కాకుండా సమాజం కోసం కూడా ఆలోచన చేసినప్పుడే సమాజంలో పేదరికం అనేది ఉండదన్నారు.. భగవంతుడి ఆశీర్వాదం వల్ల ఆర్థికంగా బలంగా ఉండి సమాజానికి సేవచేసే శక్తి ఉండి కూడా సమాజ సేవ చేయకపోవడం నా దృష్టిలో నేరమన్నారు... సహాయం చేయాలంటే వందల కోట్ల రూపాయలు అవసరం లేదని సాయం చేయాలన్న మనసు బుద్ధి ఉండాలి అన్నారు.. ధనవంతులు, మేధావులు, చదువుకున్న వారు పేదల పక్షాన పని చేయాలని అప్పుడు పేదలకు కష్టాలు ఉండవన్నారు... బడి అంటే గుడి లాంటిదని గ్రామాలలో ఒక్కొక్క కులానికి ఒక గుడి ఉంటుందని కానీ ఊరందరి గుడి బడి అన్నారు... మొదటి విడతగా ప్రతి మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్థాయిలో అభివృద్ధి చేస్తానని, ప్రభుత్వం ద్వారా కొందరు వ్యక్తుల సహాయ సహకారాల ద్వారా అభివృద్ధి చేసుకుందామన్నారు. మునుగోడు నియోజకవర్గ అభివృద్ధి విషయంలో రాజగోపాల్ రెడ్డి రాజీ పడే ప్రసక్తే లేదని, నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తూ ఆదర్శం నియోజకవర్గం గా తీర్చిదిద్దడమే నా లక్ష్యమన్నారు....






## పోలీస్ అకాడామీలో రెండవ రోజుకు చేరిన రాష్ట్రస్థాయి సదస్సు

**గండిపేట్(క్రైం మిర్రర్):** తెలంగాణ రాష్ట్ర పోలీస్ అకాడామీలో పోలీస్ మహిళా అధికారుల రాష్ట్రస్థాయి సదస్సు రెండవ రోజుకు చేరింది. చర్చలు ముగిసిన తరువాత రాణి రుద్రమదేవి దేవి సమావేశ మందిరంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అకాడామీ డైరెక్టర్ అభిలాష బిస్త్ ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. మహిళా సదస్సులో పాల్గొన్న అధికారులు అందరూ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జానపద కళలైనా పేరిణి లాస్యం, ఒగ్గుడోలు, గుస్సాడిలు మొదలైన అద్భుతమైన కళలను రాష్ట్ర సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ సౌజన్యంతో ప్రదర్శించారు. సదస్సులో పాల్గొన్న మహిళా పోలీసు అధికారులు కూడా పాటలు పాడి ఆహుతులను అలరించారు.

## సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ..

**కేశంపేట (క్రైమ్ మిర్రర్):** మండల పరిధిలోని తొమ్మిది రేకుల,లేమామిడి గ్రామాల లబ్ధిదారులకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి గ్రామాలకు వెళ్లి లబ్ధిదారులకు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకులు కూడా సీఎంఆర్ఎఫ్ , ఎల్ వో సి సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇటీవల పలు ప్రమాదాల గురైన తొమ్మిది రేకుల గ్రామ కమిటీ అధ్యక్షులు గోప్కు నర్సిమా,నాగిళ్ళ బాలరాజ్,లేమామిడి మాజీ ఉపసర్పంచ్ మన్మథ రెడ్డి,యండి బషీద్ లను వారి ఇంటి వద్దకు వెళ్లి పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. కొండారెడ్డిపల్లి,తొమ్మిది రేకుల గ్రామాలకు చెందిన బుడుగు బాలయ్య, వెంకట లక్ష్మమ్మ లకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులనుస్థానిక నాయకుల చేతులమీదుగా లబ్ధిదారులకు ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కేశంపేట మాజీ వైస్ ఎంపీపీ సురేందర్,మాజీ సర్పంచ్ లు తలసాని వెంకట్ రెడ్డి,సావిత్రి బాల్ రాజ్ గౌడ్,శ్రీశైలం గౌడ్,తాండ్ర విష్ణువర్ధన్ రెడ్డి,యారం శేఖర్ రెడ్డి,మాజీ ఎంపిటిసి యాదయ్య, రాంచందర్, మాజీ ఉపసర్పంచ్‌లు రాంరెడ్డి,సుదర్శన్ గుప్త, నాయకులు భూపాల్ రెడ్డి,మధుసూదన్ గౌడ్,బిఆర్ఎస్ నాయకులు నాగరాజు,నాగిళ్ళ వెంకటేష్,రామస్వామి,తిరుపతి రెడ్డి,జగన్ రెడ్డి, క్రిష్ణ,ఆంజనేయులు,యాదయ్య గౌడ్,మల్లేష్, అమరేందర్ రెడ్డి,ఫైజాన్, తలసాని ప్రవీణ్ రెడ్డి,రామాంజన్, రజినీకాంత్ గౌడ్,మురళి నాగరాజు కిషోర్ పాల్గొన్నారు.



# మున్సిపాలిటీ వార్డులను శాస్త్రీయంగా విభజించాలి

**బిజెపి మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి గుర్రాల రాంభూపాల్ రెడ్డి**



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** కల్వకుర్తి మున్సిపాలిటీలోని వార్డులను క్రమ పద్ధతిలో శాస్త్రీయంగా విభజన చేయాలని బిజెపి నాయకులు గురువారం ఆర్డీఓ కు వినతిపత్రం అందజేశారు. ఆర్డిఓ ఆఫీస్ లో జరిగిన ఓటర్ లిస్ట్ అవగాహన సదస్సులో బిజెపి నాయకులు పాల్గొన్నారు. కల్వకుర్తి ఆర్డీవో గా నూతనంగా నియమింపబడిన ఎంపీ జనార్దన్ రెడ్డి ని శాలువాతో సత్కరించారు. అనంతరం కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని ఓటర్ లిస్టులో గల పలు సమస్యలను లిఖితపూర్వకంగా అందజేశారు. అనంతరం కల్వకుర్తి మున్సిపాలిటీ బీజేపీ చైర్మన్ అభ్యర్థి గుర్రాల రాంభూపాల్ రెడ్డి అనంతరం మాట్లాడుతూ.. మున్సిపాలిటీ పరిధిలో వార్డులను విభజించేటప్పుడు గతంలో అధికార పార్టీ నాయకులకు అనుకూలంగా విభజన చేయడం జరిగిందని ఆరోపించారు. వార్డుల విభజన జరిగేటప్పుడు అన్ని పార్టీల సమ్మతి తీసుకోవాలని కోరారు. బిఎల్వోలు ప్రజలకు అందుబాటులో ఉండడం లేదని ఆర్డీఓ కు చెప్పారు. అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తిలక్ నగర్ కాలనీ ప్రజలకు స్థానికంగానే పోలింగ్ బూతు ఏర్పాటు చేయాలని సూచించారు. ఒక ఇంట్లోని ఓట్లు అన్నీ కూడా ఒకే వార్డులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. 18 ఏళ్ళు నిండిన ప్రతి యువతీ యువకులకు వెంటనే ఓటర్ నమోదు కార్యక్రమం చేపట్టాలని కోరారు..ఇంటి నెంబర్ల ప్రకారం కాకుండా బౌండరీల ప్రకారం వార్డులు ఏర్పాటు చేయాలనే పలు సూచనల మేరకు ఓటర్ లిస్టులు తయారు చేయాలని.. ఏకపక్షంగా నిర్ణయం తీసుకుంటే భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు గన్నోజు బాబిదేవ్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మొగిలి దుర్గాప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు బోడ నరసింహ, సీనియర్ నాయకులు, సూర్య కృష్ణ గౌడ్, నీరుకంటి రాఘవేందర్ గౌడ్, నరేడ్ల శేఖర్ రెడ్డి, సురేందర్ గౌడ్, పెద్దారి విజయ్, చందు ముదిరాజ్, పట్టణ ప్రధాన కార్యదర్శి నాప శివ, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




# సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలి

**పిఆర్టియుటిఎస్ యాదగిరిగుట్ట మండల శాఖ**

**యాదగిరిగుట్ట, ఆగష్టు 21(క్రైమ్ మిర్రర్):** సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ తో పిఆర్టియుటిఎస్ రాష్ట్ర సంఘ ఆదేశానుసారం సెప్టెంబర్ 1 పెన్షన్ విద్రోహ దినం రోజున ఇంద్ర పార్క్ వద్ద మహాధర్నాను ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిఆర్టియుటిఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి గడసంతల మధుసూదన్ జిల్లా మాజీ అధ్యక్షులు జాలిగామ రామ్మోహన్ రావు కోరారు.పిఆర్టియుటిఎస్ గుట్ట మండల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గోడపత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం మేనిఫెస్టో లో పెట్టిన విధంగా వెంటనే సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల చైర్మన్ బూడిద శ్రీనివాస్ గౌడ్, యాదగిరిగుట్ట మండల అధ్యక్షుడు గడ్డమీద పాండురంగం, ప్రధాన కార్యదర్శి మంగు భాస్కర్,పెద్ద ఎత్తున ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు తదితరులుపాల్గొన్నారు.

# దౌల్తాబాద్ అభిజ్ఞ హై స్కూల్ ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోండి

**ఎమ్మార్పీఎస్, దళిత సంఘాల నాయకులు డిమాండ్**

**జిల్లా విద్యాధికారికి వినతిపత్రం సమర్పించిన ఎమ్మార్పీఎస్**



**హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఆగస్టు 21:** దౌల్తాబాద్ లోని అభిజ్ఞ హై స్కూల్ ప్రిన్సిపాల్ ప్రశాంతి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గురువారం జిల్లా విద్యాధికారికి ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. నర్సరీ నుండి 10 వ తరగతి వరకు నడిపిస్తూ అధిక పీజులు వసూలు చేస్తూ తల్లిదండ్రులను బెదిరింపులకు గురి చేస్తున్నారని వారు ఆరోపించారు. గత నెలలలో పిల్లల టిసి అడిగినందుకు నవాబు పేటకి చెందిన చిల్పిచెట్టి ఎల్లయ్య పై ప్రిన్సిపాల్ జులుం ప్రదర్శించింది. అభిజ్ఞ స్కూల్ ప్రిన్సిపాల్ ప్రశాంతి మా పిల్లల టి.సి.లు ఇవ్వమని అడుగగా, ఇంక రూ 111500/-లు అదనంగా ఇవ్వమని చెప్పిందని ఆరోపించారు. ముందే ఫీజులు చెల్లించామని చెప్పడంతో ఎల్లయ్య పై కోపంతో ఊగిపోతు "ఇదేమైన గవర్నమెంట్ స్కూల్ అనుకున్నావా ఎప్పుడు పడితే అప్పుడు టి.సి. ఇచ్చుటకు" నేను ఇక్కడ ప్రిన్సిపాల్ ని, ఒళ్లు దగ్గర పెట్టుకొని మాట్లాడు, ఇట్టి స్కూల్ పెట్టుబడిగా ఐదు కోట్లు ఖర్చు పెట్టినాము, నష్టాల్లో నడుస్తున్నది. నీవు ఏమైన భర్తి చేస్తావా అంటూ ఎల్లయ్య పై గద్దించి నట్లు ఆయన పిర్యాదు లో పేర్కొన్నారు. ఇలా మాట్లాడితే డి.ఇ.ఓ. వద్దకు టి.సి. గురించి వెళ్లాలా అని అడుగగా డి.ఇ.ఓ. గారే ఇస్తారులే టి.సి. అక్కడికే వెళ్లు, ఇక్కడికి ఎందుకు వచ్చావు అని నన్ను అవమానపు మాటలు మాట్లాడుతూ, నేను కూర్చున్న కుర్చిలో నుండి నన్ను లేపి నన్ను అవమాన పర్చడం జరిగిందని ఎల్లయ్య ఆవేదన చెందారు. జనవరి 26 న ఆగస్టు 15 వ తారీఖున జెండా కార్యక్రమాలు జరుపుటకు విద్యార్థుల వద్ద రూ.100/- రూపాయలు తీసుకుంటుందని ఆరోపించారు. విద్యార్థుల తల్లిదండ్రులకు మటన్ చికెన్ లు లంచ్ బాక్స్ లో పంపవద్దు అలా నాన్ వెజ్ లు పంపిస్తే మీ పిల్లలను బయటకు పంపిస్తానంటూ కండిషన్ పెడుతూ బెదిరింపులకు గురి చేస్తుందని చెప్పారు. నర్సరీ నుండి 10 వ తరగతి వరకు నడిపిస్తూ, అధిక పీజులు వసూలు చేస్తూ తల్లిదండ్రులను బెదిరింపులకు గురి చేస్తున్న అభిజ్ఞ స్కూల్ యజమాన్యం పై చట్టపరమైన చర్యలు తీసుకొని, న్యాయం చేయగలరని ఎల్లయ్య దళిత సంఘాలతో జిల్లా విద్యాధికారికి వినతిపత్రం సమర్పించారు.

# పర్యావరణ పరిరక్షణలో..'మట్టి గణపతి'

**కాలుష్య నియంత్రణ మండలి చేపట్టిన ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**వినాయక చవితి ఆధ్వర్యంలో రెండు వేల మట్టి విగ్రహాలు ఉచితంగా పంపిణీ**

**క్రైమ్ మిర్రర్, మహాదేవ్ పూర్ట్ ప్రతినిధి:** వినాయక చవితి సందర్భంగా ప్రజలు పర్యావరణహితమైన మట్టి వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసుకుని పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కాలుష్య నియంత్రణ మండలి చేపట్టిన మట్టి విగ్రహాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు వలన జల కాలుష్యం ఏర్పడి జీవవైవిధ్యానికి నష్టం కలుగుతుందని సూచించారు. ఈ సందర్భంలో ప్రజలందరూ మట్టి విగ్రహాలను ఏర్పాటు చేయడం ద్వారా పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని కోరారు. వినాయక చవితి పర్వదినాన్ని ఆధ్యాత్మికంగా, ఆనందోత్సాహంగా జరుపుకోవడంతో పాటు పర్యావరణాన్ని కాపాడే దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని స్పష్టం చేశారు. జిల్లా వ్యాప్తంగా కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో పండుగ రోజు 2 వేల మట్టి విగ్రహాలు ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, బిసి సంక్షేమ శాఖ అధికారి క్రాంతి కిరణ్, కలెక్టరేట్ సి విభాగం పర్యవేక్షులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# శుభకార్యాల వద్ద వసూళ్లకు పాల్పడితే చర్యలు తప్పవు

**ట్రాన్స్ జెండర్స్ కు నేరేడ్మెట్ సీఐ సూచన**

**క్రైమ్ మిర్రర్, మల్కాజిగిరి:** నేరమెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ట్రాన్స్ జెండర్స్ వ్యాపారస్తులను, ప్రజలను ఇబ్బందులకి గురి చేస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని నేరేడ్మెట్ పోలీస్ స్టేషన్ సిఐ సందీప్ కుమార్ పేర్కొన్నారు. గురువారం పోలీస్ స్టేషన్లో ట్రాన్స్ జెండర్స్ కి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కడైనా వ్యాపార సముదాయాలు, శుభకార్యాలు, గృహప్రవేశమునకు, పండుగలకు, వ్రతాలు జరిగితే ట్రాన్స్ జెండర్ వచ్చి ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి డబ్బులు వసూలు చేసి వారి ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ఇకపైన ట్రాన్స్ జెండర్ వసూళ్లకు పాల్పడితే పాల్పడితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎవరైనా ట్రాన్స్ జెండర్స్ వ్యాపార సముదాయాలకు, గృహప్రవేశాల వద్దకు వచ్చి బెదిరించి డబ్బులు వసూలు చేస్తే డయల్ 100 ఫోన్ చేసి సమాచారం అందజేసి మా దృష్టికి తీసుకురావాలని కోరారు.






## నూతన మొబైల్ శాప్ ను ప్రారంభించిన- మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

**చౌటుప్పల్, ఆగష్టు 21,(క్రైమ్ మిర్రర్) :** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం కేంద్రంలో వలిగొండ రోడ్డులో చౌటుప్పల్ పట్టణానికి చెందిన షేక్ రషీద్ నూతన ఎస్.ఆర్ మొబైల్ శాప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన మునుగోడు నియోజకవర్గం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఎస్.ఆర్ మొబైల్ శాప్ ను ప్రారంభించిడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ మున్సిపల్ ఛాంబర్ ఛైర్మెన్ వెన్ రెడ్డి రాజు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంటయ్య,వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనా రెడ్డి,మునుగోడు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బోయ దేవేందర్,పట్టణ అధ్యక్షులు సుర్వి నర్సింహ గౌడ్,మాజీ కౌన్సిలర్ బాబా షరీఫ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ గౌస్,నాయకులు,ప్రజలు,మొబైల్ శాప్ యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

## వందే గోమాతరం జాతీయ ఉపాధ్యక్షురాలిగా డా ఎర్రం నియామకం

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** నమో మిషన్ వందే గోమాతరం జాతీయ ఉపాధ్యక్షురాలిగా హైదరాబాద్ కు చెందిన సమాజ సేవకురాలు డా ఎర్రం పూర్ణ శాంతి గుప్తాను నియమించి సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు వీర మద్విరాజ్ ఆచారి సీపెల్లి ఆమెకు నియామక పత్రం అందజేశారు. ఈ మేరకు డిల్లీ కార్యాలయం నుంచి అపాయింట్మెంట్ లెటర్, ప్రశంసా పత్రం జారీచేశారు. గో సేవ, సనాతన ధర్మం, భారతీయ సంస్కృతులను, విలువలను కాపాడటం, సమాజంలో చేస్తున్న సేవలను భారతీయ పౌరురాలుగా ఆమె చేసిన సేవలను గుర్తించి తమ సంస్థలో ఆధ్యాత్మిక విభాగంలో కీలక పదవి అప్పగించినట్లుగా అందులో పేర్కొన్నారు. ఈ సందర్భంగా డా ఎర్రం మాట్లాడుతూ తనకు బాధ్యత అప్పగించినందుకుండా పదవికి తగిన న్యాయం చేస్తానని, తమ సేవలను మరింత విస్తరించడానికి కృషి చేస్తానని, తన నిస్వార్థ సేవలను గుర్తించి బాధ్యతలను అప్పగించినందుకు నమో మిషన్ వందే గోమాతరం సంస్థ, తనకు సహరించిన వారికి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు.



# ఈనెల 25 26న పాఠశాల స్థాయి క్రీడోత్సవాలు

**గుండాల క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా:** 69వ పాఠశాలల క్రీడా సమాఖ్య నిర్వహణ ఈనెల 25,26వ తేదీలలో నిర్వహిస్తున్నామని మండల విద్యాధికారి మన్నె అగ్గి రాములు అన్నారు మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు సంబంధించిన విద్యార్థినీ విద్యార్థులు అండర్ 14 సంవత్సరాలు అండర్ 17 సంవత్సరాలు బాల బాలికలకు కబడ్డీ,ఖో-ఖో, వాలీబాల్ మరియు అథ్లెటిక్స్ క్రీడోత్సవాలు నిర్వహిస్తున్నామని తెలిపారు ఈ క్రీడోత్సవాల్లో పాల్గొనే విద్యార్థినీ విద్యార్థులు 14 సంవత్సరాల విభాగంలో 01-01- 2012 లోపు జన్మించిన వారై ఉండాలి 17 సంవత్సరాల విభాగంలో 01-01-2009 లోపు జన్మించిన వారే ఉండాలని తెలిపారు ప్రతి క్రీడాకారుడు పాఠశాల బోనఫైడ్ సర్టిఫికెట్ తో క్రీడఉత్సవాలకు హాజరు కావాలని తెలిపారు ఈ కార్యక్రమంలో గుండాల ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గంధం చంద్రకళ వ్యాయామ ఉపాధ్యాయులు నర్సిరెడ్డి అమరేందర్ బాలరాజు కృష్ణవేణి మహేష్ శశాంక్ తదితరులు పాల్గొన్నారు మండల స్థాయి క్రీడల నిర్వహణ సన్నాహక సమావేశానికి మండల విద్యాధికారి మన్నె అగ్గి రాములు గారి అధ్యక్షతన జరిగినటువంటి



సమావేశంలో వ్యాయామ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొని క్రీడల షెడ్యూల్ ను విడుదల చేయనైనది. ఈనెల తేదీ 25 మరియు 26వ తేదీలలో అండర్14 ఇయర్స్ అండర్17 ఇయర్స్ బాల బాలికలకు కబడ్డీ,ఖో-ఖో,వాలీబాల అథ్లెటిక్స్ క్రీడా కార్యక్రమాలు జరుపబడతాయని నిర్ణయించనైనది. ఈ సమావేశంలో స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గంధం చంద్రకళ వ్యాయామ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు నర్సిరెడ్డి, అమరేందర్,బాలరాజు, కృష్ణవేణి,మహేష్,శశాంక్ తదితరులు పాల్గొన్నారు.

# అనంతారం గ్రామంలో ఉచిత వైద్య శిబిరం

**గుండాల క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా:** గుండాల మండలంలోని అనంతారం గ్రామంలో గుండాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి ప్రజలకు వైద్య సేవలు అందించారు అకాల వర్షాలు కారణంగా జ్వరాలు, జలుబు, దగ్గు, ఉన్నవారికి ఈ వైద్య శిబిరంలో పరీక్షలు నిర్వహిస్తున్నామని ఎంఎల్ హెచ్ పి సిహెచ్ యమునా అన్నారు ఈ సీజన్లో వచ్చే వ్యాధులు ముందస్తుగా గుర్తించి రక్త మూత్ర పరీక్షలు అనంతరం అవసరమైన మందుల అందిస్తామని అన్నారు ప్రాథమిక వైద్యశాల ఆధ్వర్యంలో ప్రతి మంగళవారం వైద్యశాలలో అన్ని రకాల వైద్య పరీక్షలు చేస్తున్నామని ఈ అవకాశాన్ని మండల ప్రజలు వినియోగించుకోవాలని అన్నారు ఈ శిబిరంలో వైద్య పరీక్ష చేయించుకున్న వారికి అవసరమైన మందులు టానికులు అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం రజియా, ఆశ వర్కర్లు బి సరిత, ఎండి నజీమా, గ్రామస్తులు రామకృష్ణ ,రమేష్ ,రహీం, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు



# యూరియా సరఫరా పై అపోహలు వద్దు.

**కార్యదర్శి దొడ్డి. రామచంద్ర ప్రభువు**

**భద్రాద్రి కొత్తగూడెం ఆగస్టు 21 :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల పరిధి లోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (సొసైటీ) కి వచ్చే యూరియా,కాంప్లెక్స్ ల సరఫరాల పై రైతులు అపోహలకు పోయి, ఆందోళన చెందవద్దని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యదర్శి దొడ్డి రామ చంద్ర ప్రభు తెలిపారు. సత్యనారాయణపురం సొసైటీకి 2025 - 26వ సంవత్సరం గాను ఇప్పటివరకు ఏడు వేల నూట నాలుగు (7104) బస్తాల యూరియా, రెండు వేల ఏడు వందల (2700) కాంప్లెక్స్ బస్తాలు సరఫరా అయ్యా యని తెలిపారు. ఇప్పటివరకు మూడువేల పద్నాలుగు (3014) మంది రైతులకుగాను ఏడు వేల ఒక వంద (7100) యూరియా బస్తాలను అందించగా ఇంకా నాలుగు (4) యూరియా బస్తాలు నిల్వ ఉన్నాయని, రెండు వేల ఏడు వందల (2700)కాంప్లెక్స్ బస్తాలకు గాను రెండు వేల నూట అరవై (2160) కాంప్లె క్స్ బస్తాలను రైతులకు అందించగా ఇంకా ఐదు వందల నలభై (540) కాంప్లెక్స్ బస్తాలు నిల్వ ఉన్నాయని తెలిపారు. ఈ సంవత్సరానికి (2025- 26) గాను ఇంకా మూడు వందల (300)మెట్రిక్ టన్నుల యూరియా, నూట ఎబ్బై (150) మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్ సరఫరా కావలసి ఉందన్నారు. సత్యనారాయణపురం సొసైటీలో రైతుల పట్టాపాస్ పుస్తకాలు, ఆధార్ కార్డు జిరాక్స్ లను తీసుకొని రసీదులపై రైతుల సంతకం తీసుకున్న తర్వాతనే రైతు లందరికీ యూరియా, కాంప్లెక్స్ సరఫరా



చేస్తున్నామన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు గోదావరి పొంగి పొర్లి ఉధృ తంగా ప్రవహిస్తున్నందున భద్రాచలం నుండి వాహనాలు రాకపోకలు గురువారం నిలిచిపోయాయి. దీంతో రావలసిన యూరియా లారీలు రాలేదని గోదారి ఉదృత తగ్గిన తర్వాత వచ్చే అవకాశం ఉందని తెలి పారు.



# మీర్పేట్ కార్పొరేషన్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన నాగమణి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ గా ఏ నాగమణి గురువారం నాడు కార్పొరేషన్ కార్యాలయంలో కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ కమిషనర్ గా బాధ్యతలు నిర్వహించిన రెడ్డిపల్లి జ్ఞానేశ్వర్ జూన్ 30న పదవి విరమణ పొందడం జరిగింది. అనంతరం తుక్కుగూడ కమిషనర్ వాణిరెడ్డి మీర్పేట్ కార్పొరేషన్ కు ఇంచార్జ్ కమిషనర్ గా కొనసాగగా గురువారం నాడు పూర్తిస్థాయి కమిషనర్ గా నాగమణి బాధ్యతలు చేపట్టడం జరిగింది.

# పనికోసం వచ్చిన బీహారీ యువకుడు అనుమానాస్పద మృతి

**బాలానగర్, ఆగస్ట్ 21 (క్రైమ్ మిర్రర్) :** బతుకు తెరువు కోసం హైదరాబాద్ వచ్చిన ఓ యువకుడు అనుమానాస్పద స్థితిలో మృతిచెందిన ఘటన బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం చోటు చేసుకుంది. బాలానగర్ సీఐ నరసింహా రాజు తెలిపిన వివరాల ప్రకారం బీహార్ కు చెందిన ఉపేంద్ర కోడా (30) రెండు రోజుల క్రితమే బాలానగర్‌లోని రంగారెడ్డి నగర్‌లో ఉన్న వెర్టెక్స్ ఇంజినీర్స్‌లో పనికి చేరాడు. గురువారం ఉదయం వర్షపు నీరు పోవడానికి కాలువ తవ్వుతున్న సమయంలో, ఉపేంద్ర అకస్మాత్తుగా స్పృహ కోల్పోయి కుప్పకూలి పడిపోయాడు. వెంటనే అతడితో పాటు ఉన్న తోటి కార్మికులు ఉపేంద్రను సమీపంలోని సౌజన్య ఆసుపత్రికి తరలించారు. అక్కడ డాక్టర్లు మెరుగైన చికిత్స కోసం బీబీఆర్ ఆసుపత్రికి తీసుకెళ్లాలని సూచించారు. బీబీఆర్ ఆసుపత్రికి తీసుకెళ్లేలోపే ఉపేంద్ర మృతి చెందినట్లు డాక్టర్లు ధృవీకరించారు. ఈ మేరకు పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. మృతుడి సోదరుడు దినేష్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు పోస్టుమార్టం నివేదిక అనంతరం తెలుస్తాయని బాలానగర్ సీఐ సక్రమ్ తెలిపారు.



# సీపీఎస్ ను రద్దు చేసి ఓపీఎస్ ను అమలు చేయాలి

**తపస్ రాష్ట్ర క్రీడా కో కన్వీనర్ కొత్తకొండ శ్రీధర్**



**గుండాల క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా:** ఉపాధ్యాయుల సీపీఎస్ రద్దు, పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని తపస్ రాష్ట్ర క్రీడా కో కన్వీనర్ కొత్తకొండ శ్రీధర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం గుండాల మండలంలోని వివిధ పాఠశాలలను సందర్శించారు. ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో సభ్యత్వం తీసుకుని సంఘంలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులకు ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీ మేరకు సీపీఎస్ రద్దు చేయాలని లేదంటే ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమ కార్యాచరణను ప్రకటిస్తామని ప్రభుత్వానికి తెలియజేశారు. ఆగస్టు 23న అధిక సంఖ్యలో సంఘ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు వివిధ స్థాయిలో వినతి పత్రాలను ప్రభుత్వానికి అందజేయాలని తెలిపారు . ప్రభుత్వం హామీ ఇచ్చిన మేరకు ఉపాధ్యాయులు, ఉద్యోగులు, పెన్షన్ పెండింగ్ డీఏ, పీఆర్సీ, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 పద్దు ద్వారా జీతాలు ఇచ్చేలా తగు ఉత్తర్వులు జారి చేయాలని డిమాండ్ చేశారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జీతాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు కేజీబీవీ మహిళా ఉపాధ్యాయినులకు ఎంటీఎస్ ఇవ్వాలని, కేర్ టేకర్ ని నియమించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గుండాల మండల అధ్యక్షుడు రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి మధు, సంఘ నాయకులు సురేష్,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# యువత నైపుణ్యాభివృద్ధికి మైలురాయిగా నిలుస్తున్న 'ఏటీసి

**జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్.**



**భద్రాద్రి కొత్తగూడెం ఆగష్టు 21 :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలంలోని ఐటీఐ కృష్ణసాగర్ వద్ద ఏర్పాటు చేసిన అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్ (ఏటీసీ) ను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆధునిక పరికరాలు, శిక్షణా ల్యాబొరేటరీలు, వర్క్‌షాప్ విభాగాలు మరియు తరగతి గదులను పరిశీలించారు. తరగతి గదిలో ఉన్న విద్యార్థులతో కలెక్టర్ ముచ్చటిస్తూ వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. విద్యార్థులు పొందుతున్న శిక్షణ, సదుపాయాలపై స్పందనలు అడిగి తెలుసుకుని, మరింత కృషి చేసి మంచి అవకాశాలు సాధించాలని సూచించారు. విద్యార్థులు నేర్చుకుంటున్న పాఠ్యాంశాలు, ప్రాక్టికల్ శిక్షణ పద్ధతులు, భవిష్యత్తు ప్రణాళికల గురించి ప్రశ్నలు అడిగి వారిని ప్రోత్సహించారు. కలెక్టర్ మాట్లాడుతూ..ఏటీసీ వంటి ఆధునిక శిక్షణా కేంద్రాలు యువతలో నైపుణ్యాలు పెంపొందించి భవిష్యత్తులో ఉపాధి అవకాశాలను విస్తరించడానికి ఎంతో ఉపయోగపడతాయి అని అన్నారు. తరగతి గదుల్లో అందుబాటులో ఉన్న సౌకర్యాలు, స్మార్ట్ బోర్డులు, డిజిటల్ లెర్నింగ్ సిస్టమ్స్ ద్వారా విద్యార్థులు పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా శిక్షణ పొందుతున్నారు అని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పోటీ పడే స్థాయికి ఎదగాలి అని పిలుపునిచ్చారు. ప్రభుత్వం యువత నైపుణ్యాభివృద్ధి, స్వయం ఉపాధి మరియు ఉపాధి అవకాశాల కోసం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని కలెక్టర్ పేర్కొన్నారు. ATC వంటి శిక్షణా కేంద్రాలు ఈ దిశగా మైలురాయిగా నిలుస్తాయని ఆయన అన్నారు. ఈ కేంద్రంలో మాన్యుఫాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ అండ్ ఆటోమేషన్, ఇండస్ట్రియల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మాన్యుఫాక్చరింగ్, ఆర్టిసన్ యూజింగ్ అడ్వాన్స్‌డ్ టూల్, బేసిక్ డిజైనర్ అండ్ వర్చువల్ వెరిఫైయర్, అడ్వాన్స్‌డ్ సీఎన్ సి మెషినింగ్ టెక్నీషియన్, మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికల్ వంటి ఆధునిక కోర్సులు అందుబాటులో ఉన్నాయని అధికారులు వివరించారు. ఒక్కో కోర్సుకు 20 నుండి 40 సీట్ల వరకు, ఒకటి నుండి రెండు సంవత్సరాల వరకు వ్యవధి కల్పించబడిందని తెలిపారు. కనీస అర్హత పదవ తరగతి ఉత్తీర్ణత అయివుండాలని తెలిపారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్, సిబ్బంది, విద్యార్థులు మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శోభన కాలనీలోని ధోభీఘాట్ లో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలి

**బాలానగర్, ఆగస్ట్ 21 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం, మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని శోభన కాలనీ ఆనుకుని ఉన్న రజక సంఘం వారి ధోభీ ఘాట్ లో గతం లో స్లాబ్ నిర్మాణం పూర్తి చేశామని, ఈ క్రమంలో మిగతా పనులు పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలని గురువారం జోనల్ కమిషనర్ ఆపూర్వ చౌహాన్ ను కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ నిధులు మంజూరు చేయమని వినతి పత్రంలో కోరారు. అందుకు జోనల్ కమిషనర్ స్థానిక సానుకూలంగా స్పందిస్తూ అతి త్వరలో నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు కంచి బిక్షపతి, రజక సంఘం నాయకులు బాగయ్య పాల్గొన్నారు.



# ఘనంగా తెరాస నేత గెల్లు శ్రీనివాస్ యాదవ్ జన్మదిన వేడుకలు



**కూకట్ పల్లి, ఆగస్ట్ 21 (క్రైమ్ మిర్రర్) :** తెలంగాణ రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్ జన్మదిన వేడుకల సందర్భంగా బంజారా హిల్స్ లోని బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ ప్రాంగణంలో క్యాన్సర్ వ్యాధి బాధితులకు వారి 250 కుటుంబాలకు ఆహారం అందించారు. ఈ కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర జనరల్ సెక్రటరీ అశ్వంత్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీనివాస్ ఆయురారోగ్య లతో అష్ట ఐశ్వర్య లతో ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, భవిష్యత్ లో ఉన్నత శిఖరాలకు ఎదగాలని పేర్కొన్నారు. ఇందులో పలువురు విద్యార్థి నాయకులు జోగు కిరణ్, కట్ట శ్రీనివాస్, వై. రాజు, ఏ. దుర్గ ప్రసాద్, మణికంఠ, కే. వెంకట్, బబ్లు, భరత్, లోకేష్, చందు, రవి తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సమస్యలపై పాదయాత్ర చేసిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్





**కూకట్ పల్లి, ఆగస్ట్ 21 (క్రైమ్ మిర్రర్) :** ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలతో ఆల్విన్ కాలనీ డివిజన్ శంషిగూడా పరిధిలోని మహంకాళి నగర్ కాలనీ లో డ్రైనేజీ పొంగి వరద నీరు రోడ్డుపై ప్రవహిస్తూ ఇబ్బందిగా ఉందని కాలనీ వాసులు సమస్యను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దృష్టికి తీసుకురాగా కార్పొరేటర్ కాలనీ లో పాదయాత్ర చేసి సమస్యను పరిశీలించారు. కాలనీ లో రోడ్డుపై ప్రవహిస్తున్న వరద నీరును వెంటనే క్లియర్ చేసి సమస్యను పరిష్కరించాలని జల మండలి అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రగతి నగర్ నుండి వస్తున్న డ్రైనేజీ నీరును ఎల్లమ్మచెరువులో కలవకుండా దారి మళ్లించే విధంగా జరుగుతున్న పైప్ లైన్ నిర్మాణ పనులు పూర్తయితే సమస్య శాశ్వతంగా పరిష్కరించబడుతుందని తెలియచేసారు. గతంలో ఎన్నడూ లేని విధంగా భారీ వర్షాలు కురవడంతో కాలనీ లలో వరద నీరు రోడ్లపై ప్రవహిస్తూ సమస్యలు వస్తున్నాయని, వాటిని కూడా జిహెచ్ఎంసి, మాన్ సున్, హైడ్రా సిబ్బంది సకాలంలో స్పందించి వెంటనే పరిష్కరిస్తున్నారని అన్నారు. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఎటువంటి ఇబ్బందులు కలిగిన,(ఎలక్ట్రికల్, రోడ్డు, డ్రైనేజీ, మంచి నీటి) వంటి సమస్య లు ఎదురైన, వెంటనే సంబంధిత అధికారులకు గాని, మాకు గాని, మా కార్యాలయంకు గాని సంప్రదించాలని తెలియచేసారు. అదేవిధంగా వర్షాలను దృష్టిలో పెట్టుకొని లోతట్టు ప్రాంతాల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, జిహెచ్ఎంసి అధికారులు, మాన్ సున్ ఎమర్జెన్సీ టీమ్స్, డిజాస్టర్ మేనేజ్మెంట్ సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎటువంటి ఇబ్బంది లేకుండ చూడలని తెలియచేసారు. కార్యక్రమంలో లద్దే నాగరాజు, దాతి రమేష్, నిరంజన్, షౌకత్ అలీ మున్నా, గురునాథ్, కాశప్ప, కాంతప్ప, విజయ్, రాకేష్, హీరా లాల్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పుప్పాలగూడలో ప్రజాభిప్రాయ సేకరణ





**గండిపేట్(క్రైం మిర్రర్):** భారత రాష్ట్ర సమితి పార్టీ మణికొండ నాయకులు ప్రజాభిప్రాయ సేకరణలో భాగంగా గురువారం పుప్పాలగూడ పరిధిలో నిర్మాణం అవుతున్న బళ అంతస్తు సముదాయాలైన అపర్ణ జినాన్, సాస్ ఐవా మధ్య గుండా ప్రవహించే బుల్కాపూర్ నాలాను పరిశీలించారు. ఈ సందర్భంగా మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ మాట్లాడుతూ బుల్కాపూర్ నాలాపై కొన్ని చోట్ల సహజ ప్రవాహానికి అడ్డుగా చిన్నపాటి పైపులు వేసి తాత్కలిక రోడ్లు నిర్మాణ జరిగిందన్నారు. మురుగు నీటి వ్యవస్థను సరి దిద్దకుండా అపర్ణ జినాన్ పక్కగా మురుగు నీటిని హోల్ మార్క్? విసినియా దగ్గర ఉన్న గండిపేట్ హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్? వారి పైపులైన్ మీదుగా తాత్కలిక మురుగు పారుదల ఏర్పాటు చేశారన్నారు. దీని కారణంగా రాబోయే కాలంలో అటు ముష్కిం చెరువు కలుషితం అవడం, ఇటు స్థానికులు మురుగు నీటి కారణంగా పలు సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందన్నారు. మంచినీటి పైపులైన్‌పై మురుగునీరు ప్రవహిస్తున్న కారణంగా రాబోయే కాలంలో హైదరాబాద్‌కు సరఫరా అవుతున్న మంచినీరు కలుషితమయ్యే ప్రమాదం ఎంతైనా ఉందన్నారు. ప్రస్తుతం నిర్మితమవుతున్న బళ అంతస్తుల సముదాయాల గుండా ప్రవహించే బుల్కాపూర్ నాలాను పూర్తిస్థాయిలో పునరుద్ధరించి సహజంగా ప్రవహించే నీటి అడ్డుకట్టలను తొలగించాలన్నారు. బళ అంతస్తు సముదాయాలు కోసం నిర్మించిన రెడీ మిక్స్? ప్లాంట్లు కాలుష్య నియంత్రణ నిబంధనలు పాటించని కారణంగా వాయు కాలుష్యం పెరగడంతో పాటు పక్కనే ఉన్న నీటి వనరులపై కాలుష్య ప్రభావం అవుతుందన్నారు. అందుకు సంబంధించి మణికొండ మున్సిపాలిటీ అధికారులు, హెచ్ఎండీఏ, హైదరాబాద్ మెట్రో వటర్ వర్క్?, హైడ్రా కాలుష్య నియంత్రణ మండలి, ఇరిగేషన్ శాఖ వారు సంయుక్తంగా బుల్కాపూర్ నాలాను పరిశీలించి తక్షణమే నాలాను పునరుద్ధించే కార్యక్రమం చేపట్టాలని, పర్యావరణాన్ని కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గుట్టమీది నరేందర్, బొమ్ము ఉపేంద్రనాథ్‌రెడ్డి, అందె లక్ష్మణ్‌రావు, సంతోష్, యాలాల కిరణ్, ఆరిఫ్ మొహమ్మద్, రాజేంద్రప్రసాద్, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.



## పోచమ్మ ఆలయంలో నూతన మైక్ సెట్ ను అందించిన పర్వత సతీష్ కుమార్, సంధ్యారాణి

**కూకట్ పల్లి, ఆగస్ట్ 21 (క్రైమ్ మిర్రర్) :** శేర్లింగంపల్లి నియోజకవర్గం, వివేకానంద నగర్ డివిజన్ రామక్రిష్ణ నగర్ పోచమ్మ ఆలయంలో వెంకటేశ్వర్ నగర్ కు చెందిన పర్వత సతీష్ కుమార్, సతీమణి సంధ్యారాణి కుమార్తె పర్వత నిఖిల మానస పటేల్ జన్మదినం సందర్భంగా నూతన నూతన మైక్ సెట్ ను అందించారు. కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కొత్వాల్ మదు, ప్రధాన కార్యదర్శి వల్లం గిరి, మధుసూదన్, కోశాధికారి తలారి రాజు, లద్దిపీర్ల రవికాంత్ గౌడ్ అధ్వర్యంలో అడిగిన వెంటనే డొనేట్ చెసిన దాతకు వారందరూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో బత్తుల రాంనర్సయ్య, కోడే చంద్రశేఖర్, డిజె నవీన్, సుంకరి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత



**హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఆగస్టు 21:** దౌల్తాబాద్ గ్రామానికి చెందిన మహబూబ్ బేగం అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి సహకారంతో ఆమెకు ?.60 వేల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు మంజూరైంది. దౌల్తాబాద్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎమ్ డి. అజీజ్ ఈ చెక్కును మహబూబ్ బేగంకు అందజేశారు. ఈ సందర్భంగా అజీజ్ మాట్లాడుతూ.. పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఒక గొప్ప వరం అని అన్నారు. చెక్కు అందుకున్న మహబూబ్ బేగం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మరియు ఆవుల రాజిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## ముత్యాలమ్మకి బోనమెత్తిన మహిళలు



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** నల్గొండ జిల్లా చిట్యాల పట్టణ కేంద్రంలో ముత్యాలమ్మ బోనాల మహోత్సవం సందర్భంగా అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వేడుకల్లో భాగంగా, అమ్మవారికి మహిళలు బోనం ఎత్తుకుని వచ్చి అమ్మవారికి సమర్పించడం అక్కడున్నవారిని ఎంతగానో ఆకట్టుకున్నారు. ఈ బోనాలు తెలంగాణలో సంస్కృతి సంప్రదాయాలకు నిలువుటద్దంగా భక్తి భావం కలిగి ఆకట్టుకున్నాయి

# గో బ్యాక్ మార్వాడి... శుక్రవారం దేవరకొండ వ్యాపారాలు బంద్...

**దేవరకొండ వ్యాపార జేఏసీ ఆధ్వర్యంలో శుక్రవారం రోజు బంద్ కు పిలుపు...**

**దేవరకొండ టౌన్ ఆగస్టు 21 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** తెలంగాణ జేఏసీ పిలుపు మేరకు మార్వాడి హటావో తెలంగాణ బచావో కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తేది 22-08-2025 నాడు శుక్రవారం రోజున బందుకు పిలుపు నివ్వడం జరిగింది. కావున దేవరకొండ మండలం లోని వ్యాపార సముదాయం అయినటువంటి కిరాణా అసోసియేషన్, ఎలక్ట్రికల్, హర్డ్వేర్ అసోసియేషన్, వస్త్రా దుకాణాలు, స్టీల్, సిమెంట్ అసోసియేషన్, మొబైల్ అసోసియేషన్, టెంట్ హౌజ్, డెకరేషన్ అసోసియేషన్, ఫర్టిలైజర్, స్వర్ణకారులు, చెప్పుల దుకాణాలు, హెయిర్ సెలూన్స్, రెడీమేడ్ దుకాణాలు, ఫ్యాన్సీ స్పోర్ట్స్, స్వీట్ హౌస్, చేతివృత్తుల వ్యాపారస్తులు అందరూ కలిసి ఒకతాటిగా



రేపటిబంధుకు సంపూర్ణ మద్దతు తెలపడం జరిగింది. అలాగే అన్ని వ్యాపారస్తులవారి ఆధ్వర్యంలో దేవరకొండ కోదండ రామాలయం నుండి ఉదయం 9 గంటలకు ర్యాలీ నిర్వహించడం జరుగుతుంది. కాబట్టి ఇట్టి కార్యక్రమంలో తమవంతు బాధ్యతగా ర్యాలీలో పాల్గొని బంద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని కోరుతున్నాము.

# జగన్ డాన్స్ స్టూడియో లో జర్నలిస్ట్ ముసిని అంజన్ జన్మదిన వేడుకలు

**ఆర్కే సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు...**

**దేవరకొండ టౌన్ ఆగస్టు 21 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** దేవరకొండ లో గురువారం రోజు సీనియర్ జర్నలిస్ట్ ముసిని అంజన్ జన్మదిన వేడుకలు ఆర్కె సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో జగన్ డాన్స్ స్టూడియోలో ఎంతో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆర్కే సేవా ఫౌండేషన్ అధ్యక్షులు పున్న రామకృష్ణ మాట్లాడుతూ.. ఎంతో మంది పుడతారు కానీ కొంత మందే యుగానికి ఒక్కడుల జనం మధ్యలో జనం లో కలిసి పోయి ఉంటారు. జర్నలిస్ట్ గా ఉంటూ ప్రజలకు చైతన్యం కలిగిస్తూ, నైపుణ్యం ఉన్న ప్రతి ఒక్కరికి ఒక అన్నలా, స్నేహితుడులా ప్రోత్సాహం ఇచ్చే వారిలో ముందు ఉంటారు అని కొనియాడారు. అనంతరం సభ్యుల సమక్షంలో కేక్ కట్ చేసి సన్మానిచడం జరిగింది. ఈ సందర్భంగా ముసిని అంజన్ అందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప అధ్యక్షులు



కరాటే మాస్టర్ శ్రీను, ఎండీ అన్వార్, ప్రధాన కార్యదర్శి పొట్ట విజయ్ కుమార్, ముసిని అంజి, రాజా, మాకబల్, గుండాల వెంకట్, సాబీర్, మాస్టర్ జగన్, టీ ప్రతాప్ మరియు చిన్నారులు పాల్గొన్నారు...

# మద్యం తాగవద్దనందుకు ఆత్మహత్య చేసుకున్న భార్య

**గండిపేట్(క్రైం మిర్రర్):** మద్యం సేవించడం మంచిది కాదని భర్త మందలించడంతో ఓ భార్య ఆత్మహత్య చేసుకున్న ఘటన రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కిస్మత్‌పూర్ ప్రాంతానికి చెందిన శేఖర్, అరుణలు భార్యభర్తలు గత కొంత కాలంగా అరుణ మద్యానికి బానిసై తరచు మద్యం సేవిస్తుంది. ఇదే విషయమై భర్త అరుణను పలుమార్లు మందలించాడు. మనస్థాపానికి గురైన అరుణ భర్త ఇంట్లో లేని సమయంలో ఎలుకల మందు మద్యంలో పలుపుకోని సేవించింది. అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయిన అరుణను హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ అరుణ మృతి చెందారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.





# స్వచ్ఛ ఆటో కార్మికులకు చెత్తను వేరు చేసి అందించాలి

**గండిపేట్(క్రైం మిర్రర్):** ప్రజలు తమ ఇంట్లోని చెత్తను వేరు చేసి ప్రతి రోజు ఇంటి వద్దకు వచ్చే చెత్త సేకరణ కార్మికులకు అందించాలని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ బి.శరత్‌చంద్ర అన్నారు. కమీషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ ఆదేశాల మేరకు 100 రోజుల ప్రణాళిక ఒక మార్పు అభివృద్ధికి మలుపు కార్యక్రమంలో భాగంగా గురువారం 14వ డివిజన్‌లోని పీరంచెరువు ఆబాది ఏరియాలో తడి, పొడి, హానికర చెత్తపై కాలనీ ప్రజలకు అవగాహన కల్పించారు. అండర్ గ్రౌండ్ డ్రై నేజీ క్లీనింగ్ ప్రక్రియను పరిశీలించి అవసరమైన సలహాలు, సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈఈ జి.యాదయ్య, ఏఈఈ వి.రాజ్‌కుమార్, జి.వెంకట్‌రెడ్డి, వార్డు ఆఫీసర్ వసీఆలీ, బిల్ కలెక్టర్లు, వర్క్ ఇన్‌స్పెక్టర్లు, ఆర్‌పీలు, శానిటరీ జవాన్లు, సిబ్బంది పాల్గొన్నారు.



# పురాతన శివాలయం మండపం నిర్మాణానికి విరాళం

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి :** మండల పరిధిలోని తాండ్ర గ్రామంలో గల ప్రధాన శివాలయం మండపం నిర్మాణానికి గ్రామానికి చెందిన గోలి సుదర్శన్ రెడ్డి రూ.3,01,116 లు విరాళం ప్రకటించారు. గురువారం మండపం నిర్మాణానికి గ్రామస్థులు సుధాకర్ రెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా గోలి సుదర్శన్ రెడ్డి విరాళాన్ని ప్రకటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పురాతన శివాలయ అభివృద్ధితోపాటు గ్రామ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని అన్నార. కార్యక్రమంలో శ్రీనివాస్ శర్మ, జగన్ మోహన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు విజయకుమార్ రెడ్డి, జైపాల్ రెడ్డి, కృష్ణా రెడ్డి, బుచ్చిరెడ్డి, వెంకట్రామ్ రెడ్డి, రఘుమారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కుమ్మరి హనుమంతు, కిష్టయ్య యాదవ్, సర్వేశ్వర్ గౌడ్, బాలజంగయ్య, ఆంజనేయులు, లింగం సాయిలు, హరీష్ యాదవ్, శివ, భాను, పాల్గొన్నారు.

# మండలం కృష్ణయ్య మృతి బాధాకరం

**వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి**





**సంస్థాన్ నారాయణపురం, ఆగస్టు 21(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన మండలం కృష్ణయ్య అనారోగ్యంతో బుధవారం మృతి చెందాడు. వారి మరణ వార్త తెలుసుకొని మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి ఈ ఆర్థిక సహాయం మాజీ వార్డ్ మెంబర్ ఉప్పరగొని యాదయ్య, భూపని బలరాం చేతుల మీదుగా మృతుని కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ ఉప్పల వెంకటేష్, యువజన కాంగ్రెస్ నాయకులు ఉప్పల నాగరాజు, పల్లె ఆనంద్ గౌడ్, కొండ నవీన్ గౌడ్, సికిల మెట్ల సాయి, ఏనుగు శివ, రాచకొండ అంజయ్య, భూపని సంజీవ, భూపతి శంకరయ్య, మెట్టు నరసింహ తదితరులు పాల్గొన్నారు

# ఎంజీఐటీలో ఓరియంటేషన్ డే






**గండిపేట్(క్రైం మిర్రర్):** మహాత్మాగాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కక్నాలజీ(ఎంజీఐటీ) కళాశాలలో నూతనంగా ప్రవేశం పొందిన విద్యార్థులకు ఓరియంటేషన్ డే కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జేఎన్‌టీయూ హైదరాబాద్ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ టి.కిషన్‌కుమార్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. ఆయన మాట్లాడుతూ ఈ విద్యా సంస్థను దక్షిణ భారతదేశంలోనే అత్యుత్తమమైన సాంకేతిక విద్యా సంస్థల్లో ఒకటిగా మార్చడానికి యాజమాన్యం, పరిపాలన, సిబ్బంది చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. ఎన్‌బీఏ, ఎన్‌ఏఏసీ వంటి ఏజెన్సీల నుంచి అత్యున్నత గుర్తింపు పొందినందుకు కళాశాలను అభినందించారు. కొత్తగా వచ్చిన విద్యార్థులు స్వీయం-అభ్యాసం, సాఫ్ట్? స్కిల్స్?, ప్రపంచ సవాళ్లను ఎదుర్కొనే నైపుణ్యాలను, సామాజిక స్పృహను పెంపొందించుకోవాలని ఆయన సూచించారు. గౌరవ అతిథిగా డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ హాజరైన గ్లోబల్ హెడ్ మల్లాది చంద్రమోహన్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న తాజా పరిణామాలను గమనిస్తూ పోటీ ప్రపంచంలో నైపుణ్యంతో ఉండాలని సూచించారు. వారు ఎంచుకునే ఇంజనీరింగ్ స్ట్రీమ్ నుంచి మారవద్దని, బదులుగా తమ లక్ష్యాలను సాధించడానికి కృత్రిమ మేదస్సు, మెషిన్ లెర్నింగ్‌ల మద్దతు తీసుకోవాలని సలహా ఇచ్చారు. డీబీఎస్ టెక్ ఇండియా అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శాంతామోనా భరద్వాజ్ మాట్లాడుతూ విద్యార్థులకు కొత్త టెక్నాలజీలను నేర్చుకోవాలనే తపన ఉండాలని, భవిష్యత్ తరాలకు మంచి భవిష్యత్తును అందించే దిశగా తమ మార్గాన్ని సుగమం చేసుకోవాలని ప్రేరేపించారు. ఎంజీఐటీ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జి.చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడుతూ కళాశాల ప్రారంభం నుంచి సాదించిన మైలురాళ్లను వివరించారు. కళాశాల తీసుకునే ప్రతి ప్రయత్నంలోనూ నిస్సందేహంగా మద్దతు అందిస్తున్న యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కళాశాల టీమ్ వర్క్?కు ప్రసిద్ధి చెందిందని, విద్యార్థుల సంపూర్ణ వికాసానికి, వారిని ఉపాధికి సిద్ధంగా ఉన్న గ్రాడ్యుయేట్లుగా తీర్చిదిద్దడానికి కళాశాల సిబ్బంది అంకితభావంతో పని చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె.సుధాకర్‌రెడ్డి, విద్యార్థులు వారి తల్లిదండ్రులుపాల్గొన్నారు.



## హైదర్షాకోట్ పాటశాలలో ఉల్లాస్ ట్రైనింగ్ కార్యక్రమం

**గండిపేట్(క్రైం మిర్రర్):** బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని హైదర్షాకోట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉల్లాస్ ట్రై నింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. గండిపేట్ మండల విద్యాధికారి సునీల్‌కుమార్ ఆధ్వర్యంలో బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్, నార్సింగి మున్సిపాలిటీ, మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని మున్సిపల్ ఆర్పీలకు ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సైదిరెడ్డి, రామేశ్వరి, ఆర్‌పీలు రాఘవేందర్, శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయడం, కాల్చడం సరికాదు

**బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ బి.శరత్‌చంద్ర**




**గండిపేట్(క్రైం మిర్రర్):** బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేసిన, కాల్చిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ బి.శరత్‌చంద్ర అన్నారు. గురువారం వివిధ కాలనీ ప్రజలకు, హైదర్షాకోట్ ప్రభుత్వ పాఠశాలలో ఆర్‌పీలు, ఓబీలకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఇంట్లో రోజు వారి చెత్తను వేరు చేసి మున్సిపల్ ఆటోలకు అందించాలన్నారు. బహిరంగ ప్రదేశాలలో చెత్తను కాల్చడం, పారవేయడం నిషేధించబడిందని బహిరంగ ప్రదేశాల్లో చెత్తను కాల్చడం, పారవేసే వారిపై ప్రభుత్వ నియమనిబంధనల ప్రకారం తగిన జరిమానా, చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టీఎంసీ ఎస్.శ్రీలత, ఆర్‌పీలు, ఓబీలు తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ చేనేత సహకార సంఘం ఆధ్వర్యంలో చేనేత కార్మికులకు సన్మానం





**గండిపేట్(క్రైం మిర్రర్):** రాజేంద్రనగర్ సర్కిల్ మైలర్ దేవ్ పల్లి డివిజన్ ఆదర్శ కాలనీలో తెలంగాణ పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వాళ్లకటి రాజ్ కుమార్ ఆధ్వర్యంలో, ఆదర్శ చేనేత సహకార సంఘం అధ్యక్షులు పున్న కృష్ణయ్య అధ్యక్షతన 30 మంది చేనేత కార్మికులకు శాలువాలతో ఘన సన్మానం నిర్వహించారు. అధ్యక్షులు పున్న కృష్ణయ్య తెలంగాణ పద్మ శాలి ప్రతినిధులకు, అతిధులకు ఘనంగా శాలువాతో సత్కారం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు వాళ్లకటి రాజ్ కుమార్ మాట్లాడుతూ చేనేత కార్మికులు ఎన్నో కష్టాలు పడుతూ తమ జీవితాన్ని గడుపుతున్నారు. వారికి సరైన న్యాయం జరగేలా కృషి చేస్తాను. ముఖ్యంగా చేనేత కార్మికులకు పెన్షన్ విషయంలో న్యాయం జరిగేలా నా వంతు సహాయం అందిస్తాను అని తెలిపారు. ఈ సందర్భంగా ఏర్వ సత్యనారాయణ పద్మశాలి ప్రతినిధి ఏర్వ సత్యనారాయణ మాట్లాడుతూ చేనేత కార్మికులు ఎంతో కష్టపడి సమాజానికి సేవ చేస్తున్నారు. వారి శ్రమకు సరైన గుర్తింపు రావాలి. ఈ సన్మానం వారిలో నూతనోత్సాహం కలిగిస్తుంది. భవిష్యత్తులో చేనేత కార్మికుల సమస్యల పరిష్కారానికి మా పద్మశాలి సంఘం కృషి చేస్తుంది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో టీ ఆర్ పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వనమాల శంకర్ , జనరల్ సెక్రెటరీ కార్యాలయం వడిచెర్ల మారుతి , జాయింట్ సెక్రెటరీ జోగి సూర్య ప్రకాష్ , సెక్రెటరీలు ధ్రువ కుమార్ , శ్రీనివాస్ , పద్మ శాలి ప్రతినిధులు మసున వెంకటేష్,గంజి వెంకటేష్, దొంత రాజు, బొల్ల నరేందర్, కొంపల్లి జగదీష్, మునిగాపాటి వెంకటేష్ శిరిసిల్ల నారాయణ, యేదిరే వెంకటేష్, ఏర్వ కుమారస్వామి,దస బాలరాజ్, సంగ్గి శెట్టి లక్ష్మణ్, మహేష్ అదేట్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## వైటిపిఎస్ భూ నిర్వాసితులకు ఉద్యోగాలు

**పాలాభిషేకం, బాణాసంచా, స్వీట్లతో సంబరాలు**

**మిర్యాలగూడ,ఆగస్టు 21(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ (వైటిపిఎస్) నిర్మాణంలో భూములు కోల్పోయిన నిర్వాసితులకు తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం 335 ఉద్యోగాలను కేటాయించింది. ఈ సదవకాశం లభించడంతో భూ నిర్వాసితులు ఆనందోత్సాహాలతో సంబరాలు జరుపుకున్నారు.వీర్లపాలెం వద్ద పవర్ స్టేషన్ ఆవరణలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో సీఎం ఏ. రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తంకుమార్రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బీఎల్ఆర్), ఎమ్మెల్సీ కె. శంకర్ నాయక్‌ల చిత్రపటాలకు పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం బాణాసంచా కాల్చి, స్వీట్లు పంచుకొని సంతోషాన్ని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా భూ నిర్వాసితులు మాట్లాడుతూ..భూములు ఇచ్చి సర్వం కోల్పోయినా, తమ భవిష్యత్తు చీకటిలో మగ్గిపోకుండా రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగాలు కల్పించడం అభినందనీయమని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హామీ అమలు కాలేదని,అయితే ప్రస్తుత ప్రభుత్వం తమ మాట నిలబెట్టుకుందని అన్నారు.స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కృషి ఫలితంగానే తాము ఉద్యోగాలు పొందగలిగామని భూ నిర్వాసితులు కృతజ్ఞతలు తెలిపారు.

